


సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 27 జూలై 2026 పేజీలు : 8


## కంది, తోగర్‌పల్లి, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ




## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్

మరోసారి తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా అబ్దుల్ రహీం నియామకం



# జహీరాబాద్ నుండి తాండూరు వెళ్ళే రోడ్డును కొత్తగా వేయాలి

ఆలోపు పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలి

ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్






# విటమిన్ డీ3 లోపాన్ని నిర్లక్ష్యం చేయెుద్దు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 26:** విటమిన్ డీ3 లోపాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఎముకలు, కీళ్లు, కండరాలకు సంబంధించిన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఉపేందర్ సాతెల్లి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని గాత్రి ఆసుపత్రిలో ఎముకల, కీళ్లతో పాటు ఈఎన్‌టీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ.. విటమిన్ డీ3 మన శరీరానికి అత్యంత అవసరమైన విటమిన్. ఇది కాల్షియం శోషణకు, ఎముకలు, దంతాలు, కండరాలు దృఢంగా ఉండేందుకు, రోగనిరోధక శక్తి పెరగడానికి ఎంతో - మిగతా3లో

# ఏంటి పక్షపాతం,,

**శివ్వంపేట విద్యుత్ లైన్మెన్ నిర్వాకంపై విమర్శలు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 26:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్మెన్ ఆరోళ్ల సురేష్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కొందరి మాటలు విని,పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ అన్యాయం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు,తూప్రాన్ - నర్సాపూర్ ప్రధాన రహదారిపై ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు



మెంబర్‌గా గెలిచిన కోలా కిషన్ నాయక్ టీ కొట్టు నిర్వహిస్తున్నారు.అదే రహదారిపై ఓడిపోయిన రవి నాయక్ కూడా పక్కనే టీ కొట్టు పెట్టారు.ప్రధాన రహదారి కావడంతో ఇరువురి టీ కొట్లపై చెట్లు ఉన్నాయి.ఈ క్రమంలో రాజకీయ కక్షతోనే తన టీ కొట్టుపై ఉన్న చెట్టును లైన్మెన్ సురేష్ అక్రమంగా నరికివేశారని వార్డు మెంబర్ కోలా కిషన్ తీవ్రంగా ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన రవి నాయక్ టీ కొట్టుపై ఉన్న చెట్టును ఎందుకు నరకలేదని ప్రశ్నించారు.తనకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై లైన్మెన్ ఆరోళ్ల సురేష్‌ను వివరణ కోరగా ఆయన సమాధానం ఇవ్వడానికి దాటవేశారు.సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారిపై ఉన్న వ్యాపారులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# ‘విద్యార్థుల ఆవేదనకే కేంద్రం స్పందించింది’





**తెలంగాణలో యువ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలి: ఎంపీ రఘునందన్ రావు**

**సదాశివపేటలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో పాల్గొన్న అనంతరం రాజకీయ అంశాలపై స్పందన**

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా రాజకీయ విజయం కాదని, విద్యార్థుల ఆవేదన, తల్లిదండ్రుల ఆందోళనను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బాధ్యతాయుత నిర్ణయమని మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శిశిర ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పేపర్ లీక్ వివాదంలో బీజేపీ బాధ్యతను అంగీకరించినట్లేనా? అనే ప్రశ్నకు స్పందిస్తూ.. అది ఎవరి రాజకీయ విజయం కాదని స్పష్టం చేశారు. విద్యార్థుల బాధ, వారి భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. రాజకీయాల్లో తప్పు జరిగితే బాధ్యత వహించి పదవికి రాజీనామా చేసే సంస్కృతి చాలా కాలంగా తగ్గిపోయిందని, అయితే బీజేపీ మాత్రం బాధ్యత స్వీకరించి నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. పేపర్ లీక్ జరిగిన వెంటనే పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించి, విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా ఫలితాలు ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతాయుత వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పేపర్ లీక్ అంశంపై ప్రస్తుతం విమర్శలు చేస్తున్న నేతలు, గతంలో తెలంగాణలో ప్రశ్నాపత్రాలు వాట్సాప్ ద్వారా విక్రయించబడిన ఘటనల సమయంలో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అప్పటి ముఖ్యమంత్రి రాజీనామా ఎందుకు కోరలేదని నిలదీశారు. ఇప్పుడు రాజకీయ విమర్శలు చేస్తున్న వారికి ఆ నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఇప్పటికీ పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడంపై స్పందిస్తూ.. ఇది రాష్ట్ర విద్యా వ్యవస్థకు మంచిది కాదన్నారు. అధికార పార్టీలో యువ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వారికి అవకాశాలు కల్పించడం లేదని విమర్శించారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తే ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో పాటు పాలన కూడా మరింత సమర్థవంతంగా సాగుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయానికి ఢిల్లీ నాయకత్వం వైపు చూడకుండా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో గెలిచిన యువ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు. ముఖ్యంగా రోహిత్ రెడ్డి, పరకాల యశస్విని రెడ్డి, పర్ణిక రెడ్డి వంటి యువ నాయకులకు బాధ్యతలు అప్పగిస్తే కొత్త ఆలోచనలతో పాలన ముందుకు సాగుతుందని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద అనేక శాఖలు ఉండటం వల్ల పరిపాలనపై ప్రభావం పడుతోందని విమర్శించిన రఘునందన్ రావు, శాఖలను ఇతర మంత్రులకు అప్పగించడం ద్వారా పాలన వేగవంతమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు రాహుల్ గాంధీ అనుమతి కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రి తన రాజ్యాంగబద్ధ అధికారాలను వినియోగించి రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. మొత్తంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా, పేపర్ లీక్ వ్యవహారం, తెలంగాణలో విద్యాశాఖ మంత్రి నియామకం, యువ నాయకత్వానికి అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం...

**జర్నలిస్టుల కృషి మరువలేనిది**

**స్వామి వివేకానంద గ్రంథాలయ ఆర్గనైజర్ స్ఫూర్తిగా**



**మనోహరాబాద్, జూలై 26 ( ప్రజా జ్యోతి )** స్వామి వివేకానంద సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మనోహరాబాద్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్ లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్వామి వివేకానంద గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారందరూ పాల్గొనడం జరిగింది. మనోహరాబాద్ స్వామి వివేకానంద గ్రంథాలయంలో చదివి ఒక్కరి ఉద్యోగంతో మొదలై ప్రస్తుతం 50 మంది వరకు వివిధ శాఖలలో ఉద్యోగాలు సాధించడం జరిగింది. స్వామి వివేకానంద సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ గోవర్ధన్ గౌడ్, పోలీస్ వెంకట్ రెడ్డి, సురేష్,నవీన్, అబ్దుల్ నయీమ్, నౌషత్,ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడారు. ఇందులో వివిధ శాఖలలో ఉద్యోగాలు పొందిన వారు గతంలో గ్రంథాలయంలో చదివిన మనోభావాలను వారు జీవితంలో పడిన కష్టాలు ప్రస్తుతం పొందుతున్నా సంతోషాలను వ్యక్తపరిచారు. గ్రంథాలయం వల్లనే మేము ఈరోజు చదువుకుని ఈ స్థాయికి వచ్చామని వారి సంతోషం వ్యక్తం చేశారు.. సుమారు మండలంలో 17 శాఖలలో 50 మంది వరకు గ్రంథాలయం ద్వారా ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. అలాగే గ్రంథాలయం తరపున ఉద్యోగులు మండలంలోని జర్నలిస్టులను అందరినీ సన్మానించి మేమంటూ అందజేశారు.

## స్వచ్ఛ గ్రామమే లక్ష్యంగా చెత్తబుట్టల పంపిణీ...

**- గ్రామం బాగుంటే ప్రజలు బాగుంటారు**



**మనోహరాబాద్, జూలై 26 ( ప్రజా జ్యోతి** జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి తడి,పొడి చెత్త సేకరణకు చెత్త బుట్టలు పంపిణీ చేయాలనే ఆదేశాల మేరకు వార్డు సభ్యులు సత్యనారాయణ, సలీం,రత్నమాల, వారి వార్డులో ఆదివారం నాడు సొంత నిధులతో తడిపొడి చెత్త సేకరణకు నాలుగు రకాల చెత్త బుట్టలుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత దృష్టిలో పెట్టుకొని సహకరించాలని కోరారు.వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పరిశుభ్రత పాటిస్తే రోగాల బారిన పడకుండా ఉంటామని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తున్నామని అన్నారు.

# ఢిల్లీ వసంత్ కృషికి గుర్తింపు

**28న కేంద్ర మంత్రుల మీదుగా అవార్డు, ప్రధానం**
**జహీరాబాద్ కు గౌరవం అన్న ఢిల్లీ వసంత్**
**ఢిల్లీ పాదయాత్ర, జీ కాట్ స్థాపన, కుంభ యాత్రలే కారణం**



**జహీరాబాద్, జూలై 26( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ ఉద్యమకారుడు, జాతీయ రైతు నాయకుడు, జహీరాబాద్ ముద్దుబిడ్డ ఢిల్లీ వసంత్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 28న న్యూఢిల్లీలో తెలుగు జాతీయ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "తెలుగు వెలుగు" సాంస్కృతిక మహోత్సవంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులతో పాటు ఢిల్లీ వసంత్‌కు ప్రతిష్ఠాత్మక "జాతీయ వాగ్దేవి పురస్కారం" ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, రామ్మోహన్ నాయుడు, పెద్దసాని చంద్రశేఖర్ తో పాటు పలువురు పార్లమెంట్ సభ్యులు ఈ అవార్డ ప్రదానం కార్యక్రమంలో పాల్గొన నున్నారు. తెలంగాణ ఉద్యమంలో 19 రోజుల ఢిల్లీ సత్యాగ్రహం నిర్వహించడం, రైతుల సమస్య లను దేశదృష్టికి తీసుకెళ్లేందుకు ఆరు రాష్ట్రాల మీదుగా సుమారు 2,140 కిలో మీటర్ల కిసాన్ పాదయాత్ర చేపట్టడం, చెరుకు రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేయడం, రైతు సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో పోరాడడం వంటి సేవలు ఈ పురస్కారానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. యూపీఏ ప్రభుత్వం అమలు చేసిన రూ.70 వేల కోట్ల రైతు రుణమాఫీ పథకానికి దారితీసిన రైతు ఉద్యమాల్లో ఆయన పాత్ర విశేషంగా గుర్తింపు పొందింది. జాతీయ ఎన్నికల పితామహుడైన మాజీ ఎన్నికల ప్రధానాధికారి స్వర్గీయ టి.యన్ శేషన్ చొరవతో... ఏర్పాటు చేయబడిన పూణేలోని ఎంఐటీలో విద్యాభ్యాసం చేసిన ఢిల్లీ వసంత్, ఉస్మానియా విశ్వవిద్యా లయ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థులతో కలిసి +జుూ (గ్రామోదయ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ టెక్నాలజీ) సంస్థ ను స్థాపించి గ్రామాభివృద్ధి,విలేజ్ మోనోగ్రాఫ్ల రూపకల్పన, వ్యవసాయ ఆధునికీకరణ, తెలంగాణ సోనా వరి ప్రచారం, మహిళల ఆర్థిక సాధికారత, యువతకు నైపుణ్యాభి వృద్ధి, గ్రామీణ ఉపాధి కల్పనవంటి కార్యక్రమా లను విస్తృతంగా చేపట్టారు.కరోనా అనంతర ప్రపంచానికి భారతీయ సాంస్కృతిక విలువ లను ప్రపంచానికి చాటిచెప్పాలనే లక్ష్యంతో "=వఅఋుస్త్రఅఅఅస్త్ర ×అఎఋ ఖ ్ష్ట్రవ +శ్రీశీఋశ్రీ ఋఠశ్రీశ్రీఋఎవత్" నినాదంతో నిర్వహించిన 7,000 కిలోమీటర్ల కుంభ సందేశ్ యాత్ర కూడా విశేష గుర్తింపు పొందింది. గ్రామ స్వరాజ్య భావనను ఆచరణలో చూపించిన గురూజీ రవీంద్ర శర్మ ఆలోచనల ప్రభావంతో చేపట్టిన ఈ యాత్రలో భారత భవిష్యత్తుకు సంబంధించిన అనేక మౌలిక అంశాలను ప్రతిపాదించారు. అనంతరం హరిద్వార్ కుంభమేళాలో ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ సమక్షంలో "హరిద్వార్ డిక్లరేషన్" రూపంలో వాటికి ప్రాధాన్యం లభించింది. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ, ఈ పురస్కారం నా ఒక్కరిది కాదు. నా ప్రతి ఉద్యమంలో అండగా నిలిచిన రైతులు, మహిళలు, యువత, కార్మికులు, మేధావులు, మిత్రులు, జహీరాబాద్ ప్రజ లందరికీ దక్కిన గౌరవం. పురస్కారాలు నాకు గమ్యం కాదు... సమాజానికి మరింత సేవ చేయాలనే బాధ్యతను గుర్తు చేసే మైలురాళ్లు మాత్రమే. జహీరాబాద్ అభివృద్ధి కోసం నా సేవా ప్రయాణం మరింత విస్తృతంగా కొన సాగుతుంది అని తెలిపారు. ఒక్కడిగా జన్మించి సైన్యంలా సమాజ సేవలో ముందుకు సాగిన ఢిల్లీవసంత్‌కు ఈజాతీయ పురస్కారం లభించడం జహీరాబాద్ ప్రజ లందరికీ గర్వ కారణమని పలువురు సామాజి కవేత్తలు, రైతు సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# వర్గ పోరాట దృక్పథంతోనే కుల నిర్మూలన సాధ్యం




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 26:** ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థను నిర్మూలించాలంటే వర్గ పోరాట దృక్పథమే సరైన మార్గమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం నారాయణఖేడ్‌లోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా స్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులు జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివకుమార్ అధ్యక్షతన కులం వర్గం అంశంపై బోధించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. సమాజంలో కొనసాగుతున్న కుల వివక్ష, అసమానతలు, అణచివేతలను నిర్మూలించాలంటే అన్ని కులాల్లోని పీడిత వర్గాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కుల సమస్యను కులంతో పరిష్కరించలేమని, వర్గ పోరాట దృక్పథంతోనే సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కుల సమస్యను కేవలం దళితుల సమస్యగా కాకుండా దేశ సమస్యగా చూడాలని ఆయన సూచించారు. సమాజంలో శూద్రులు, దళితులు భూమి, విద్య తదితర రంగాల్లో ఇంకా వెనుకబడిన పరిస్థితులు కొనసాగుతున్నాయని అన్నారు. అట్టడుగు వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దళితులపై దాడులు, వివక్ష పెరిగాయని, ఎస్సీ--ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపులు, ఉపాధి హామీ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను ఆయన విమర్శించారు. ఇటీవల విద్యార్థి, యువజన ఉద్యమాలు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు దోహదపడ్డాయని పేర్కొంటూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను విద్యార్థి ఉద్యమ విజయంగా అభివర్ణించారు. జాతీయ పరీక్షల వ్యవస్థలో మార్పులు, ఉద్యోగాల కల్పన కోసం యువత ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పల్లెల్లో మత, కుల ఘర్షణలు సృష్టించి రాజకీయ లబ్ది పొందేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తాయని, వాటి ఉచ్చులో పడకుండా పేద ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. కేవీపీఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమెల మాణిక్యం మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక ఉద్యమాల ఫలితంగా దళితుల్లో చైతన్యం పెరిగిందన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోందని, దానికి వ్యతిరేకంగా బలమైన సామాజిక ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పెద్దాపురం అశోక్ సంఘ నిర్మాణం, పనితీరు, కార్యకర్తల బాధ్యతలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్, కొరారి నర్సింహులు, గణపతి, మల్లేష్, సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, జైకుమార్, అరుణ్, చరణప్ప తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు గుంటల భూమి . సుమారు 20 లక్షల విలువైన భూదానం చేసిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ నిర్మాణానికి ఆత్మకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల సరళ అమరేందర్ రెడ్డి ఆలయ నిర్మాణానికి నాలుగు గుంటల విలువైన భూమిని ఆలయానికి దానం సుమారు 20 లక్షల విలువైన భూమిని దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలందరూ పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వరా చారి మాట్లాడుతూ ఎంతో విలువైన భూమిని ఆలయానికి ఇవ్వడం చాలా సంతోషకరమని, వారి కుటుంబ సభ్యులకు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి యొక్క ఆశీర్వాదం ఉండాలని కోరారు. సందర్భంగా ఆత్మకూరు గ్రామ సర్పంచ్ నికిత బింభదర్ చారి మాట్లాడుతూ విలువైన భూమిని ఆలయానికి ఇవ్వడం చాలా గొప్ప విషయం అని, డబ్బు చాలామంది దగ్గర ఉంటుంది కానీ దానం చేసి కొందరిలో ఉంటుందని ఆ కొందరిలో మా ఊరిలోని అమరేందర్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు గురురాజు స్వామి, కల్పగూరి ప్రభు, నాగయ్య స్వామి, రమేష్, వినోద్, మరియు ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వర్ చారి,బక్కన్న చారి , రాములు చారి,నర్సింలు చారి, సదాశివుడు చారి,వీరన్న చారి, రామచందర్ చారి,నిరంజన్ చారి, భిక్షపతి చారి,అనిల్ చారి పాల్గొన్నారు.

## జహీరాబాద్ నుండి తాండూరు వెళ్ళే రోడ్డును కొత్తగా వేయాలి

**జహీరాబాద్, జూలై 26( ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ నుండి తాండూర్ వెళ్ళే రోడ్డు గుంతల మయంగా మారిందని దాన్ని తక్షణమే కొత్త రోడ్ వేయాలని ఆలోపు కనీసం రోడ్డును మరమ్మతులు చేయాలని, ప్రమాదా లను అరికట్టాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో ఆ రోడ్ ను పరిశీలించి పర్య టించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కనీసం ఈ రోడ్స్ పై ఉన్న గుంతలను పూడ్చకపోవడం, కొత్త రోడ్ వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని అయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం సరైనది కాదని అన్నారు. దీంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రత్యేకించి ఈ రోడ్డులో జహీరాబాద్ కు వందలాది మంది కార్మికులు, ప్రజలు పరిశ్రమ లకు, పనులకు డ్యూటీల కోసం వస్తారని, ప్రత్యేకించి రాత్రి వేళల్లో డ్యూటీలకు వచ్చే కార్మికులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, ప్రజలు కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని, రోడ్ వేయాలనీ, ఆలోపు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు మల్లేష్, శివకుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, జూలై 26: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో నిర్వహించిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని 7వ వార్డు శాస్త్రినగర్ కాలనీలోని గడి మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కాలనీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 5వ వార్డు దత్తాత్రేయ కాలనీలో నిర్వహించిన కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలకు హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, కౌన్సిలర్లు రుక్మిణి గోపాల్ రెడ్డి, సుబూర్, మహేష్ చౌహాన్, విజయ్ బుజ్జి, కో-ఆప్షన్ సభ్యులు ముంతాజ్ సేట్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, శాతం దత్తు, మారుతిరావు, శంకర్ ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 26:** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా అబ్దుల్ రహీం మరోసారి నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. కమిషన్ జాతీయ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర అధ్యక్షుడు బి. సర్వేందర్ అబ్దుల్ రహీంకు నియామక పత్రాన్ని అందజేసి, రాష్ట్ర చైర్మన్‌గా మరోసారి బాధ్యతలు స్వీకరించాలని కోరారు. గత పదవీకాలంలో మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ఆయన అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను పునరుద్ధరించినట్లు బి. సర్వేందర్ తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతూ..తనపై మరోసారి విశ్వాసం ఉంచి రాష్ట్ర చైర్మన్ బాధ్యతలు అప్పగించిన కమిషన్ జాతీయ ఇన్‌ఛార్జ్ బి. సర్వేందర్‌తో పాటు జాతీయ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘనలపై నిరంతరం పోరాడుతూ, బాధితులకు అండగా నిలిచి, సామాజిక న్యాయం సాధన కోసం కమిషన్ తరపున మరింత చురుకుగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

## రైతుల సాగునీటి అవసరాలే లక్ష్యం.. జలసిరి పనులపై ప్రత్యేక దృష్టి. మహాదేవపల్లి సర్పంచ్.లక్ష్మి



**కల్హేర్.26.జూలై. ప్రజా జ్యోతి** మహదేవ్‌పల్లిలో జలసిరి పనుల స్థల పరిశీలన.. నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచన మహదేవ్‌పల్లి, ఆదివారం: గ్రామంలో చేపట్టిన జలసిరి కార్యక్రమం పనులను మహదేవ్‌పల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి పోచయ్య ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు సాగునీటి సౌకర్యాన్ని మరింత మెరుగుపరచడం, వ్యవసాయానికి అవసరమైన నీటి వనరులను అభివృద్ధి చేయడమే జలసిరి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ స్థల పరిశీలనలో ఐకేపీ వీఓఏ బాలయ్య, వీఓ లీడర్ లక్ష్మి, గ్రామస్థులు చిన్నం భూమయ్య, వెంకయ్య, బాగయ్య, ఎస్. భూమయ్య, పర్రి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికైన కార్యవర్గం సమాజ అభివృద్ధికి తోడ్పడాలి

**జహీరాబాద్ బ్రాహ్మణ సంఘం**



**జహీరాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బ్రాహ్మణ సంఘం జహీరాబాద్ ఎన్నికైన నూతన కార్యవర్గం సమాజ అభివృద్ధికి తోడ్పడాలని బ్రాహ్మణ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామారావు దేశ్ పాండే పేర్కొన్నారు. ఆదివారం నాడు జహీరాబాద్ పట్టణంలోని రాంమందిర్ లో నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రామా రావు దేశ్ పాండే తో పాటు, జిల్లా కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా నాయకులు కిషన్ రావు బక్షి, బాబురావు జోషి, ప్రభావతి, శ్రీకాంత్ జోషి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ... జహీరాబాద్ కార్యవర్గం క్రియాశీలంగా ఉండి, జిల్లా కార్యవర్గం ఇచ్చిన వివిధ కార్యక్రమాలు నిర్వహించా రని కొనియాడారు. వరుణ యాగం, మాతృ భోజనం లాంటి కార్యక్రమాలు సైతం చేపట్టారని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యా వర్గాలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో జహీరాబాద్ మండల పురుష, మహిళా కార్యావర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల కార్యవర్గం అధ్యక్షులుగా శ్రీనివాస్ రావు కుల్కర్ని, ఉపాధ్యక్షులుగా పునీత్ దీక్షిత్, శ్రీనివాస్ రావు కొల్లూర్, సంయుక్త కార్యదర్శులుగా బూచినెల్లి సురేష్ కుమార్, రాజ్ కుమార్ దేశముఖ్, కార్యవర్గ సభ్యులుగా వెంకటేష్ నాయక్, రవి రాందాస్, చరణ్ జోషి,గణేష్ జోషి, డాక్టర్ శ్యామ్ జోషిలు ఎన్నికయ్యారు. అదే విధంగా మహిళా కార్యవర్గంకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా అనుపమ కుల్కర్ని, వందనా దేశ్ ముఖ్, అధ్యక్షులుగా జయ మంగళ కుల్కర్ని, ఉపాధ్యక్షులుగా వీణా రాందాసి, సుచరిత కుల్కర్ని, సంయుక్త కార్యదర్శులుగా శైలజ పురోహిత్, రజని షాపూర్, కోశాధికారి గా సంగీత దేశపాండేలు ఎన్నికయ్యారు.

## యువత పోరాటమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి**

**మంచిర్యాల** : యువత పోరాటమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి అని అన్నారు . నీట్ పేపర్ లేకేజీ కి వ్యతిరేకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి నీట్ విద్యార్థులను ఆదుకోవాలని దేశం లోని యువత పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చిందని, ఈ ఉద్యమానికి వేలాది మందిగా తరలి మద్దతు గా నిలిచిందన్నారు

# విటమిన్ డీ3 లోపాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

కీలకంగా పనిచేస్తుంది. ప్రస్తుతం చాలామందిలో విటమిన్ డీ3 లోపం కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణాలు తగినంత సూర్యరశ్మి అందకపోవడం, ఎక్కువ సమయం ఇంట్లోనే గడపడం, సరైన ఆహారం తీసుకోకపోవడం, వయస్సు పెరగడం, ఊబకాయం, కాలేయం లేదా మూత్రపిండాల సమస్యలు, కొన్ని మందుల ప్రభావం అని వివరించారు. విటమిన్ డీ3 లోపం ఉంటే ఎముకలు, కీళ్ల నొప్పులు, కండరాల బలహీనత, వెన్నునొప్పి, తరచూ అలసట, చిన్న దెబ్బకే ఎముకలు విరిగే ప్రమాదం, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు, సూర్యరశ్మి తక్కువగా పొందేవారు, ఎముకల సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు.

**విటమిన్ డీ3 ఎలా పొందాలి**

విటమిన్ డీ3 కోసం గుడ్డు పచ్చసొన, చేపలు, ఫోర్టిఫైడ్ పాలు, పుట్టగొడుగులు, ఫోర్టిఫైడ్ సీరియల్స్ వంటి ఆహారాలను తీసుకోవాలి. అలాగే ప్రతిరోజూ ఉదయం 10 గంటలలోపు 15 నుంచి 30 నిమిషాల పాటు సూర్యరశ్మి శరీరానికి తగిలేలా చూసుకోవడం మంచిది అని తెలిపారు.

**విటమిన్ డీ3 తగ్గితే**

విటమిన్ డీ3 లోపం ఉందని అనుమానం వచ్చిన వెంటనే స్వయంగా మందులు వాడకూడదు. ముందుగా వైద్యుల సలహా మేరకు రక్త పరీక్ష చేయించుకుని, అవసరమైతే మాత్రమే సప్లిమెంట్లు తీసుకోవాలి. సరైన స్థాయిలో విటమిన్ డీ3 ఉంటే ఎముకలు బలపడటంతో పాటు కండరాల పనితీరు, రోగనిరోధక శక్తి, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అందుకే సూర్యరశ్మి, సరైన ఆహారం, వైద్యుల సలహా అనే మూడు విషయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు గాత్రి ఆసుపత్రి 8186910257, 8328010763 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# అమర్ రాజా చుట్టూ రాజకీయం

**గుంటూరు :** తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గిగా కారిడార్‌లో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ సంస్థకు చెందిన అడ్వాన్స్‌డ్ కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ విజయవంతంగా ప్రారంభమవ్వడం పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. నాలుగు దశాబ్దాలుగా చిత్తూరు నేలను కేంద్రంగా చేసుకుని ఎదిగిన ఒక స్వదేశీ దిగ్గజ సంస్థ, ఏకంగా 9,500 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించే లిథియం-అయాన్ గిగాఫ్యాక్టరీ ప్రాజెక్టును పొరుగు రాష్ట్రానికి తరలించాల్సి రావడంపై ఏపీలో రాజకీయం ప్రారంభమయింది. ఈ పరిణామాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగానికి జరిగిన తీరని లోటుగా అభివర్ణిస్తూ, తెలుగుదేశం పార్టీ గతాన్ని తవ్వి తీస్తూ వైఎస్సార్‌సీపీపై తీవ్రంగా విమర్శలు చేస్తోంది. ఈ ప్రారంభోత్సవం వెనువెంటనే ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమాల వేదికగా చేసిన ప్రకటన ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమరరాజా సంస్థపై సాగిన రాజకీయ కక్షసాధింపు చర్యలు, వేధింపుల కారణంగానే రాష్ట్రం ఒక చారిత్రక పారిశ్రామిక అవకాశాన్ని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరరాజా ఛైర్మన్ గల్లా జయదేవ్ కుటుంబానికి ఏపీ సమాజం క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితిని గత ప్రభుత్వం తెచ్చిపెట్టిందని, నాటి జగన్ రెడ్డి సర్కార్ అవలంబించిన విధ్వంసకర విధానాలే ఈ ప్రాజెక్ట్ తెలంగాణ పాలమూరు రంగానికి వెళ్లడానికి కారణమని లోకేష్ తో పాటు టీడీపీ శ్రేణులు తీవ్రస్థాయిలో విమర్శలు ప్రారంభించాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమరరాజా గ్రూప్‌ను రాజకీయ లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్న ఆరోపణలుఉన్నాయి. గల్లా జయదేవ్ టీడీపీ ఎంపీగా ఉండటంతో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా ప్లాంట్ల మూసివేత నోటీసులు ఇవ్వడం, విద్యుత్ , నీటి సరఫరాను అడ్డుకోవడం, కేటాయించిన 253 ఎకరాల పారిశ్రామిక భూములను రద్దు చేసేందుకు ప్రయత్నించడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయి. ఈ తీవ్ర ఒత్తిళ్లు, అనిశ్చితి వాతావరణాన్ని తట్టుకోలేకనే అమరరాజా తన భవిష్యత్ విస్తరణ అయిన లిథియం-అయాన్ ఈవీ బ్యాటరీ క్లస్టర్‌ను తెలంగాణకు తరలించాల్సి వచ్చిందని పారిశ్రామిక నిపుణులు సైతం విశ్లేషిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ఒకరి నష్టం మరొకరికి లాభంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ యువతకు రావాల్సిన వేలాది ఉద్యోగాలు, రాష్ట్రానికి దక్కాల్సిన కోట్ల రూపాయల పన్ను ఆదాయం నేడు తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు దక్కాయి. తెలంగాణ ప్రభుత్వం సమకూర్చిన అనుకూల వాతావరణంతో దివిటిపల్లి వద్ద అమరరాజా తన ఆసియాలోనే అతిపెద్ద గిగాఫ్యాక్టరీల్లో ఒకదానిని సాకారం చేసుకుంటోంది. చిత్తూరు ప్రాంతంలో ఉపాధి ఆశలు అడుగంటిపోగా, పొరుగు రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారడంపై రాయలసీమ ప్రజల్లోనూ, వ్యాపార వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రస్తుతం ఏపీలోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని ఒక పదునైన కేస్ స్టడీగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా వ్యూహం సిద్ధం చేసింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవలంబించిన కక్షసాధింపు పారిశ్రామిక విధానాలు ఎవరికీ శ్రేయస్కరం కావని, దాంతో రాష్ట్ర ప్రతిష్ట ఏ విధంగా దెబ్బతిన్నదో వివరించడానికి జిల్లాల వారీగా ప్రచారానికి సిద్ధమవుతోంది. గతం గడిచిపోయినా.. అమరరాజా గ్రూప్ ఏపీలో చేపట్టబోయే ఏ ఇతర నూతన విస్తరణ ప్రాజెక్టులకైనా తమ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తుందని, పూర్తి సహకారాన్ని అందిస్తుందని నారా లోకేష్ పునరుద్ఘాటించారు. కేవలం ఒక్క అమరరాజాయే కాకుండా, గతంలో రాష్ట్రం నుంచి బయటకు వెళ్లిపోయిన సుజలాన్, ఫాక్స్‌కాన్ అసెంబ్లీ యూనిట్లు, ఇతర చిన్న-తరహా పరిశ్రమల నిర్వాహకులకు మళ్లీ భరోసా కల్పిస్తూ ఏపీలో పారిశ్రామిక పునరుజ్జీవనానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## కంది, తోగర్‌పల్లి, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ




**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కంది మండలం కంది గ్రామం, కొండాపూర్ మండలం తోగర్‌పల్లి మరియు గ్రామాల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క పిలుపు మేరకు పంచజన్య సిద్ధాంతాలతో ప్రతి ఊరు, ప్రతి వాడలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేస్తూ పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజా హక్కులు, సామాజిక న్యాయం మరియు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెండా పండుగ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు మురళీకృష్ణ, శంకర్ నాయక్, అలాగే పార్టీ నాయకులు కంది ప్రదీప్, ధనుష్, వేణు, సురేష్, సందీప్, అరవింద్, అరుణ్, అనిల్, శివ, అఖిల్, భరత్, ఎం. రాహుల్ యాదవ్, బి. వేణు, డి. శివకుమార్, ఎం.డి. జుబేర్, ఎ. హర్ష, ఎం.డి. ఆసిఫ్, ఎం.డి. ముజ్జు, గొప్పుల్ రెడ్డి, మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కృష్ణమోహన్, సాయికాంత్ గౌడ్, శరణ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేసి, తెలంగాణ రక్షణ సేనను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు.